తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
11 సెప్టెంబర్ 2025
పేజీలు : 11
Follow :



# రైతన్నకు.. కరెంటు కష్టాలు

## బీటలువారిన పంట పొలాలు

**చిలప్ చేడ్, 11 సెప్టెంబర్ (జనంసాక్షి) :** కరెంటు తెచ్చిన కష్టాలతో బీటలు వారిన పంట పొలాలను చూసి రైతన్నలు దిగులు చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే సమయానికి కొనితెచ్చిన కరెంటు కష్టాలు సకాలంలో కరెంటు సరఫరా చేయలేక నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు చేతికొచ్చే పంటలను చూసి రైతన్నలు దిగులు చెందుతూ తను కష్టపడి పండించుకునే వరి పొలానికి ప్రభుత్వ నిర్లక్ష్యంతో సమయానికి యూరియా దొరకక దిగులు చెందుతున్న సమయంలో ఇదే అదునుగా కరెంటు కోతలకు సతమతమవుతున్న రైతన్నలు సమయానికి కరెంటు లేక బీటలుగా మారిన పంట పొలాలు చిలప్ చేడ్ మండలంలో సగభాగానికి ఎక్కువగా మంజీర పరివాహక ప్రాంతం కావడంతో భారీ వర్షాలతో సగానికి పైగా మంజీర నది నీటిలో ముంపుకు గురైన పంటలు ఇందులో భాగంగా కరెంటు కోతలకు సగానికి సగం బీటలుగా మారిన పంట పొలాలు కరెంటు సరఫరా విషయంలో స్థానిక లైన్మెన్ కు అడగాలని ఫోన్ చేసిన అందుబాటులో ఉండరు.

అలాగే స్థానిక కరెంటు ఏఈ కి కరెంటు కోసం ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయరు సమాధానం చెప్పరు కరెంటు ఎప్పుడు వస్తాదో ఎప్పుడు పోతుందో నన్న సమాచారం చెప్పకుండా రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ అధికారులు ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉండి సమయానికి విద్యుత్ సరఫరా చేసి రైతుల పంటలను ఆదుకోవాలని రైతులు కోరుచున్నారు.



**సమయానికి కరెంటు సక్రమంగా సరఫరా చేయకపోవడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే..**

తను పండించే వరి పంట బీటలుగా మార డానికి కారణము మ్మాటికి విద్యుత్ సక్రమంగా రాకపోవడమే కారణం. ఇప్ప టికైనా రైతుల పట్ల చిత్తశుద్ధితో కరెంటును సక్రమంగా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలి. విద్యుత్ అధికారులు సకాలంలో విద్యుత్ సరఫరా చేయాలి

- రైతు సలావుద్దీన్,
బండపోతుల్ గ్రామం. చిలప్ చేడ్ మండలం.

జనం సాక్షి విలేకరి విద్యుత్ అధికారి సల్మాన్ ఖాన్ వివరణ కోసం ఫోన్ చేయగా విద్యుత్ అధికారి (ఏఈ) స్పందించలేదు.



# రావుల కౌసల్య దినకర్మలో మాజీ మంత్రులు

**వనపర్తి,సెప్టెంబర్10(జనంసాక్షి):** ప్రముఖ న్యాయవాది రావుల హేమవర్ధన్ రెడ్డి మాతృమూర్తి రావుల కౌసల్య దశదిన కర్మలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పలువురు రాజకీయ నేతలు పాల్గొని నివాళు లు అర్పించారు. కొత్తకోట మండల కేంద్రం లో గల బీపీఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన దశదిన కర్మలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ జిల్లెల్ల చిన్నారెడ్డి, మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ రాకాసి లోకారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ చేర్మెన్, వనపర్తి పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ , మాజీ జిల్లా గొర్రెల కాపరుల సహకార యూనియన్ డైరక్టర్ జనుంపల్లి బీచుపల్లియాదవ్, మీడియా సేల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ, ఉంగ్లం తిరుమల్, రహీం, గులాం ఖాదర్,యుగేందర్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, సూరి,తోట శ్రీను పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల సేకరణ వేలం వాయిదా..

**జడ్చర్ల, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో చికెన్ వ్యర్థాలు సేకరణకు ఆర్థిక సంవత్సరం 2025-26 నేడు గురువారం జరగాల్సిన బహిరంగ వేలం వాయిదా వేయడం జరిగిందని మున్సి పల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. బుధ వారం మున్సిపల్ కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ 2025-26 ఆర్థిక సంవ త్సరంలో చికెన్ వ్యర్థాలు సేకరించేందుకు బహిరంగ వేలంలో పాల్గొనేందుకు 2 దరఖాస్తులే రావడం వలన, మరియు ఇతర అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని, తదుపరి బహిరంగ వేలం తేదీలను మరల తెలియజేస్తామని తెలిపారు.

# ఉత్తమ సంగీత హార్మోనిస్టుగా వి రాఘవేంద్ర చారి





**మల్దకల్ సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** ఉభయ తెలుగు రాష్ట్రాల రంగస్థల నాటక పోటీలు ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా కేంద్రం లోని ఈనెల 5నుండి9 వరకు జరిగిన నాటక పోటీలలో తెలంగాణ రాష్ట్ర రంగస్థల నాటక సమాజాల సమాఖ్య జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముందరింటి మురళి శ్రీనివాస్ అధ్యక్షతన వడ్డేపల్లి మండలం శ్రీ మారుతీ నాటక కళా సమితి వారు ఈ పోటీలు ప్రదర్శించారు. ప్రదర్శించిన నాటకం సత్యా కృష్ణుల ప్రణయ ఘట్టం ఏకాంకమును ప్రదర్శించారు. ఈ పోటీలలో ఈ ఏకాంకమునకు,ప్రథమ బహుమతి వచ్చింది. ఇందులో శ్రీకృష్ణుడిగా డాక్టర్ ముందరింటి మురళి శ్రీనివాస్ శాంతినగర్, ఉత్తమ నటుడు సత్య భామగా నటించారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం





## మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** ఐలమ్మ పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని రాష్ట్ర పశుసంవర్థక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని తన నివాసంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం భూస్వాములకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరనారి తెలంగాణ ఆడబిడ్డ చాకలి ఐలమ్మ త్యాగం చిరస్మరణీయం. ఆమె పోరాట స్ఫూర్తి తరతరాలకు ప్రేరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, లక్ష్మారెడ్డి, కల్లూరి గోవర్ధన్, గుంతల రవికుమార్, ఓబ్లేష్, నాగేష్, నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత**

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, తెలంగాణ ఉద్యమకారిణి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిన వీరవనిత చాకలి ఐలమ్మ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరం లోని పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజె బెనహార్, అజ్మత్ అలి ,ఎల్లంగారి భరత్ కుమార్, క్రిష్ణ కాంత్ రెడ్డి, కిషన్ నాయక్, మోయిజ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రజక సంఘం అధ్యక్షులు పురుషోత్తంబిసి సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. మిగతా 2లో..

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

**దొరల పాలనకు చరమగీతం పాడిన వీరవనిత ఐలమ్మ**

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్10 జనంసాక్షి :** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనితా, తొలి భూ పోరాటానికి నాంది పలికినా ధైట్కర్యశాలి చాకలి ఐలమ్మ అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు నివాళులు అర్పించారు.

**వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 10 జనంసాక్షి**
జిల్లా కలెక్టరేట్ సముదాయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని వెనకబడిన కులాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి అధికారులు, ప్రజాసంఘాల నాయకులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ భాను ప్రకాష్, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్దీన్ ఖాన్, రజక సంఘం జిల్లా నాయకులు బండలయ్య, ఇతరులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేష్, రాజు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**



**ఖిల్లా ఘనపురం, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ప్రయాణికుల ప్రాంగణంలో స్థానిక రజక సంగం సభ్యులు అద్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళాలు అర్పించారు. రజక సంఘం జిల్లా నాయకులు విజయ్ పాల్గొని మాట్లాడారు. రజక సంఘం జిల్లా నాయకులు దేవరకొండ విజయ్, సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ క్యామ రాజు,ఆగారం ప్రకాష్, రజక సంగం గ్రామ కమిటీ అధ్యక్షులు కుంచరపు రవీందర్, నారాయణ, పాకిరయ్య ,కుంచరపు బాలస్వామి,శ్రీనివాసులు, శివ,ప్రసద్,బాలస్వామి పెద్దాపురం శ్రీను,రమేష్,మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్, బుచ్చిబాబు గౌడ్,వడ్డెర సంఘం నాయకులు భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

**నర్వలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**



**నర్వ సెప్టెంబర్10 జనంసాక్షి :** మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో చాకలి ఐలమ్మ విగ్రహానికి కుల సంఘం వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు సంజన్న,జిల్లా సలహాదారులు జగన్నాథం,జిల్లా ఉపాధ్యక్షులు బాబు మండల అధ్యక్షుడు రవి,బీసీ సంఘం అధ్యక్షుడు సుధీర్,ఎమ్మార్పీఎస్ వెంకటయ్య, మున్నూరు కాపు సంఘం శరత్ కుమార్ వాల్మీకి సంఘం అధ్యక్షులు కావాలి వెంకటన్న అంబేద్కర్ సంఘం రామాంజనేయులు యాదవ సంఘం మల్లేష్,యాదవ్ సాగర సంగం,కుమ్మరి సంఘం కే బాలస్వామి, విశ్వకర్మ అధ్యక్షుడు వెంకటేష్,ఆరెకటిక సంఘం శ్రీనివాసరావు,గౌడ సంఘం అనంత గౌడ్ వోలియా దాసరి సంగం కొండన్న కాంగ్రెస్ నాయకులు శరణప్ప,గడ్డం నరసింహులు,బీసం రామకృష్ణ,వావిళ్ళ నరేందర్ రెడ్డి,నర్వ గ్రామ అధ్యక్షులు లక్ష్మణ్ వివిధ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి,సెప్టెంబర్10 (జనంసాక్షి):** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి మాజీ మంత్రి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు



గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ,ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్,సూర్యవంశం గిరి,జోహెబ్ హుస్సేన్, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము,వజ్రాల రమేష్, సాయిలీల,కవిత,ఆటో యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

**ఇలమ్మకు ఘన నివాళి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని నారాయణపేట జిల్లా రజక సంఘం వర్కింగ్ అద్యక్షుడు కే.మోహన్ ప్రభుత్వాన్ని కోరారు. నారాయణపేటలో సంఘం అధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి సంఘం సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కడెంపల్లి మోహన్ మాట్లాడారు. పట్టణ అధ్యక్షులు కడెంపల్లి మోహ న్, రఘు, గవినోల్ల కృష్ణ, శేష ప్ప, చాకలి నరేష్, శివనోళ్ళ అరుణ్, రాజు, లలితమ్మ కిష్ట మ్మ, తదితరులు పాల్గొన్నారు.

**ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం : డిప్యూటీ కలెక్టర్ రాజేంద్ర**



**నారాయణపేట జిల్లాప్రతినిధి (జనం సాక్షి):**
చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్ అన్నారు. కలెక్టరేట్ ప్రజావాణి గదిలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

**చారకొండ మండలంలో**



**చారకొండ, సెప్టెంబర్ 10(జనంసాక్షి)** మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘం నాయకులు పగడాల యాదయ్య, పగడాల పాపయ్య,పగడాల శంకరయ్య, పగడాల లెనిన్, పగడాల జగదీష్, పగడాల ఆంజనేయులు, కీసరి ఆంజనేయులు, వివిధ పార్టీ నాయకులు అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జమ్మికింది బలరాం గౌడ్, ప్రశాంత్ శర్మ, శ్రీను గౌడ్, గణేష్ గౌడ్, గజ్జ కొండలయ్య గౌడ్, దయపు బాలయ్య గౌడ్, శివ గౌడ్, గోరేటి శివ, రాములు, కుంభం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**బానిసత్వానికి ఎదురొడ్డిన వీరనారీ : నీలం మధు**

**పటాన్చెరు సెప్టెంబర్ 10(జనంసాక్షి)**
తెలంగాణ తొలి భూపోరాట వీరవనిత, నిజాం రజాకార్ల అరాచకాలకు, నిరంకుశత్వానికి, బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్‌లో







ఉన్న ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్, సత్తయ్య, బాబు, కిషోర్, రజక సోదరులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, ఆంజనేయులు, అశోక్, లింగం, లక్ష్మణ్, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 10 :** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాల మండలంలో..**

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 10 :** రజక సంఘం మండల అధ్యక్షుడు శివగారి అంజయ్య ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్ వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిధిగా చేర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ అంకుగారి స్వరూపా రాణి శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, హాజరై ఐలమ్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, వైస్ చైర్మన్ రాజీవ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి ,మాజీ మాజీ కౌన్సిలర్ మంగోలు చంటి, రజక విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలేటి రమేశ్, రాచకొండ శ్రీను, బండకింది కర్ణకర్ ,మంచాల కొండయ్య, బుట్టి అగమల్ల, తుమ్మలపల్లి శ్రీనివాస్, టీ ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు భుమిగారి రాజేందర్, రాళ్ళబండి పరిపూర్ణ ము, బురగోని తిరుపతి గౌడ్ తుమ్మల్లపల్లు అంజయ్య, రమగల్ల బాబు, చింతల పరుష రాములు ,పచ్చిమడ్ల మానస, తుమ్మల్ల పల్లి పవన్, పాక బాలయ్య, రాము, ఆవుషర్ల వెంకటేష్, పాక శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు

# కార్పోరేట్ స్థాయిలో ఎప్సెట్, నీట్ ఎంట్రెన్స్ శిక్షణ

**- విద్యార్థులను ఉన్నత స్థాయికిలో నిలబెట్టేది చదువు ఒక్కటే**
**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**








**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టేది కేవలం చదువు ఒక్కటే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పయనీర్ - ఎప్సెట్, నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దేశ భవిష్యత్తుతో పాటు విద్యార్థుల భవిష్యత్తు గురించి నిరంతరం ఆలోచన చేసే వ్యక్తిని అన్నారు గత 20 నెలలుగా ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు వెల్లడించారు మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో ఎప్సెట్, నీట్ ఎంట్రెన్స్ శిక్షణ తరగతులను సొంత నిధులతో నిర్వహిస్తున్నానని, గత విద్యాసంవత్సరంలో అద్భుతమైన ఫలితాలు విద్యార్థులు సాధించారన్నారు 200 మంది విద్యార్థులు శిక్షణ తీసుకొగా, 116 మంది విద్యార్థులకు మంచి ర్యాంకులు సాధించి వివిధ ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరారని వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరం కూడా వంద శాతం ఉత్తమ ర్యాంకులను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఇక్కడ పుట్టిన బిడ్డలు ఇక్కడనే చదువుకోవాలని అగ్రికల్చర్, బి- ఫార్మసీ, డి -ఫార్మసీ, పాలిటెక్నిక్ కళాశాలలను మహబూబ్ నగర్ కు తెచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న నాలుగు, ఐదు సంవత్సరాల కాలంలో మహబూబ్ నగర్ నుంచే 10 వేల మంది ఇంజనీర్లు తయారు కాబోతున్నారని, వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మహబూబ్ నగర్ చుట్టూ అనేక పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తానాని తెలిపారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ రెండు సంవత్సరాలు కష్టపడి చదివి మంచి ప్రొఫెషనల్ కోర్సులలో స్థిరపడితే జీవితంలో ఇక వెనక్కి తిరిగి చూసే పరిస్థితి ఉండదన్నారు. పయనీర్ కార్యక్రమంలో వంద శాతం హాజరు ఉన్న విద్యార్థులకు 10,116/- రూపాయల నగదును రిషి విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిజె బెనహార్, డిఐఇఓ కౌసర్ జహాన్, ప్రిన్సిపాల్ భగవంతచారి, జంగయ్య, రిషి విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటయ్య, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**ప్రభుత్వం దృష్టికి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు , డిమాండ్లను తీసుకుపోయి పరిష్కరిస్తా**

**తెలంగాణ రాష్ట్ర సాధనలో మీ పాత్ర చాలా ప్రధానమైనది**

**నిజమైన ఉద్యమకారులు మీరే**

**గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులపైన , ఉద్యోగుల పైన అక్రమ కేసులు పెట్టింది లితెలంగాణ ఉద్యమం కోసం రాజకీయాల్లోకి వచ్చిన**

**ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ ఫండ్ కు 5 లక్షల రూపాయలు కేటాయింపు**




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** ప్రభుత్వం దృష్టికి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లను తీసుకుపోయి పరిష్కరిస్తా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మహబూబ్ నగర్ నగరంలోని ఆల్మాస్ ఫంక్షన్ హాలులో జరిగిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం మహా వేదిక కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడా రు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మీ పాత్ర చాలా ప్రధానమైనదని, నిజమైన ఉద్యమకారులు మేరే అని చెప్పారు. మీరు చేసిన పోరాటం వలననే తెల ంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడిందని, ప్రతి ఒక్కరిని తెలంగాణ రాష్ట్ర సాధన లో భాగస్వామ్యం చేసిందన్నారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసుకోవాలని విశ్రాంత ఉద్యోగులకు సూచించారు. అందుకు తన వంతుగా 5 లక్షల రూపాయలు వెల్ఫేర్ ఫండ్ కు కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు గోపాల్ యాదవ్, సిజె బెనహర్, ఐఎన్టియుసి రాములు యాదవ్, అజ్మత్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అంజద్, ఖాజా పాషా, రాషెద్ ఖాన్, ఆర్టీసీ నాయకులు సుధాకర్, ఎంవి కృష్ణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, రాజ సింహుడు, రవీందర్ రెడ్డి,అంజన్న, జెఎన్ రెడ్డి, నారాయణ,లలితమ్మ, పాల్ పాల్గొన్నారు.





## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సైబర్ వారియర్స్ పోలీసులకు టీ షర్ట్స్ అందజేసిన ఎస్పీ**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 10 జనంసాక్షి :** ప్రజల అత్యాశ వల్లే సైబర్ నేరాలు జరుగుతున్నాయని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్టేషన్లలో పనిచేస్తున్న సైబర్ పోలీసు వారియర్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాలును నివారించడం, చేదించడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సైబర్ వారియర్స్‌గా చేస్తున్న వారి అనుభవాలు పనితీరు గురించి తెలుసుకు న్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న క్రమంలో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం కావున సైబర్ వారియర్స్ రెగ్యులర్గా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చి, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సైబర్ పోలీసు వారియర్స్ కు టీ షర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, మహేశ్వరరావు, సైబర్ క్రైమ్ ఎస్సై, రవి ప్రకాష్, డిసిఆర్బి ఎస్సై,తిరుపతిరెడ్డి, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- ప్రత్యేక అధికారి వెంకట రమణ**



**కృష్ణ, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలి మండల ప్రత్యేక అధికారి వెంకట రమణ స్పష్టం చేశారు. బుధవారం కృష్ణ మండలం ముడుమాల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ఉపాధ్యా యుల, విద్యార్థుల హాజరు వివరాలు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన మెనులో ఈరోజు విద్యార్థులకు అన్నం,కూరగాయల పప్పు, గుడ్డు అందిచనైదని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు జ్యోతి, పద్మావతమ్మ, పాఠశాల సిబ్బంది,మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యూరియా కొరతపై రైతులు ఆందోళన వద్దు

**- చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్**

**చారకొండ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**

రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, రైతులు యూరియా పై ఎలాంటి ఆందోళన చెందొద్దని చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మండలంలోని రైతులు పంట సాగు ఎక్కువగా చేశారని చెప్పారు. గత ఏడాది 4650 బస్తాలు 209 మెట్రిక్ టన్నులు యూరియ సరఫరా చేయడం జరిగిందని, ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారం వరకు 6250 బస్తాలు 281 మెట్రిక్ టన్నులు వచ్చిందని వివరించారు. మండలంలో ఎలాంటి యూరియా కొరత లేదని, కొంత ఆన్లైన్ కారణంగా యూరియా సరఫరా ఆలస్యం అవుతుందని చెప్పారు . నానో యూరియా పై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్నారని, నానో యూరియా వల్ల మంచి ఫలితాలు వస్తుందని చెప్పారు. రైతుల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో సీఈవో భూత్పూర్ వెంకటయ్య, సిబ్బంది భీమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి సేవ చేసే జర్నలిస్టుల ఆరోగ్యం ఎంతో ముఖ్యం








**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**

**జర్నలిస్టులకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా ఓపి, ఔషధాల్లో 40 శాతం రాయితీ కల్పించాలి**

**ప్రభుత్వ జర్నల్ ఆస్పత్రిలో జర్నలిస్టుల వైద్య సేవలకు ప్రత్యేక పిఆర్‌ఓ ఏర్పాటు చేయాలి**

**టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా అధ్యక్షులు విజయకుమార్, జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్**

**ఐజేయూ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల వైద్య శిబిరానికి విశేష స్పందన**

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా సమాజానికి సేవ చేసే జర్నలిస్టులకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్ మలక్ పేట్ యశోద హాస్పిటల్, శ్రీ నేత్ర సనత్ నగర్ వారి సహకారంతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో బుధవారం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్ కుమార్ రావు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ్ కుమార్, సురేష్ కుమార్, జాతీయ నాయకులు సుదర్శన్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి సమాజంలో ఎంతో బాధ్యతాయుతమై నదని, ప్రజల సమస్యలను పరిష్కరింప చేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని, అలాంటి జర్నలిస్టులు ప్రజలకు సేవ చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు. మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన ఐజేయూ యూనియన్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ముఖ్యంగా గుండె కు సంబంధించిన పరీక్షలు తప్పక చేసుకోవాలన్నారు. జర్నలిస్టులు ప్రజల కోసం సేవ చేయాలంటే ముందు వారికి ఆరోగ్యమే ప్రధానం అన్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జర్నలిస్టులు నికార్సైన వార్తలు ఇవ్వాలని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు తనకు మధ్య వారధిలా పని చేస్తు అనునిత్యం వార్తల సేకరణ లో ఉండే జర్నలిస్ట్?లు తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్త వాహించాలని ఎమ్మెల్యే అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లే జర్నలిస్టులకు ప్రత్యేక ఒపీని ఏర్పాటు చేయడానికి డాక్టర్లతో మాట్లాడుతానని ఆయన తెలిపారు. అంతకుముందు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ విజ్ఞప్తి మేరకు నియోజకవర్గ జర్నలిస్టులందరికీ ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ లను ఉపయోగించడానికి హెల్మెట్ లను ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ

జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, శరీరం కూడా ఒక ఆర్గానిక్ యంత్రం లాంటిదని, దానికి పరీక్షలు అవసరమన్నారు.ఈసీజీ, టు డీ ఇకో, రక్త పరీక్షల లాంటి బేసిక్ పారామీటర్స్ చూసుకోవాలన్నారు. ఒత్తిడితో కూడిన ఈ వృత్తిలో ఆహారపు అలవాట్లు, దినచర్య అలవర్చుకోవాలని కోరారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ సభ్యులు, యశోద ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. తాము కూడా పోలీస్ పోలీస్ సిబ్బందికి అమ్రాబాద్‌లో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ హెల్త్ క్యాంపులు జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని ఎస్పీ తెలిపారు. నాగర్ కర్నూల్ జర్నలిస్టులకు తనకు మంచి అనుబంధ ఉందని వారి కార్యక్రమాలకు విరివిగా హాజరవుతు న్నానని, జర్నలిస్టులు మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని జర్నలిస్టు సంఘాల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్ రావు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సుకు అహర్నిశలు కష్టపడే జర్నలిస్టులు, వారి కుటుంబ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ చొరవతోని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నందుకు చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు. జర్నలిస్టు నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు.

టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ

ఆరోగ్యమే మహాభాగ్యం అని, జర్నలిస్టులందరూ ఆరోగ్యంగా ఉంటూ సమాజానికి ఆరోగ్యకరమైన వార్తల అందించాలని సూచించారు. ఒకప్పటి జర్నలిజానికి, నేటి జర్నలిజానికి చాలా మార్పు వచ్చిందని, పోటీ తత్వం పెరిగిందని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ సూచన మేరకు నాగర్ కర్నూల్ లో యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అంతకుముందు జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్ మాట్లాడుతూ, ఆరోగ్య శిబిరానికి మంచి స్పందన లభించిందని, దాదాపుగా 400 మంది పాత్రికేయులు తమ కుటుంబాలతో హాజరయ్యి వైద్య శిబిరంలో సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో పాత్రికేయులకు ఇలాంటి కార్యక్రమం తొలిసారిగా నిర్వహించడం జరిగిందని, అందుకు కృషి చేసిన రాష్ట్ర తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ ఆలికి, జిల్లా కార్యదర్శి మధు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జర్నలిస్టుల ఓపి చికిత్సకు ప్రత్యేక పిఆర్‌ఓ ను ఏర్పాటు చేయాలని, జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపి ఉచితం తోపాటు మెడికల్ షాపుల్లో ఔషధాలు, టెస్టులకు 40 శాతం రాయితీ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేను కోరారు. అనంతరం జిల్లా వైద్యాధికారి రవి నాయక్, యశోద ఆసుపత్రి వైద్య బృందం వైద్యురాలు డాక్టర్ శ్వేత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జే ఐజేయూ జాతీయ నాయకులు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పి వెంకటస్వామి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కన్నయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం, నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, నాయకులు కందికొండ మోహన్, కొండ కింది మాధవరెడ్డి, హకిం కిషోర్, వెంకటస్వామి, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజేందర్ గౌడ్, అచ్చంపేట తాలూకా అధ్యక్షుడు సాయిబాబు, కల్వకుర్తి తాలూకా కార్యదర్శి శ్రీనివాస్,టౌన్ ప్రెసిడెంట్ మల్లేష్,శ్రీశైలం,జయప్రసాద్, డాక్టర్ సలీం, డాక్టర్ దిలీప్ రెడ్డి, యశోద ఆసుపత్రి ఓ ఆర్డినేటర్ శ్రీధర్, రవీందర్ రెడ్డి, శ్రీను బాబు, స్ఫూర్తి ఓ కేసిన జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు జిల్లాలో భండారి శాంతికుమార్‌కి ఘన స్వాగతం



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :**
పాలమూరు జిల్లా కేంద్రం ఒక చారిత్రక ఘట్టానికి వేదికగా మారింది. భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు భండారి శాంతికుమార్ , జిల్లా కేంద్రాన్ని తొలిసారిగా సందర్శించగా, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రారంభంగా జడ్చేర్ల వద్ద ఘన స్వాగత కార్యక్రమం జరిగింది. స్థానిక బీజేపీ నాయకులు పూల వర్షంతో శాంతికుమార్ ఆత్మీయంగా ఆహ్వానిం



చారు. అనంతరం, పిస్తా హౌస్ నుండి బీజేపీ కార్యాలయం వరకు బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ పార్టీ శక్తిని, యువతలో ఉన్న స్ఫూర్తిని ప్రతిబింబించింది. ర్యాలీ మార్గమధ్యలో, చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు సమర్పించి, అనంతరం ఎస్సీ మోర్చా నేతలతో కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకు ముందు తెలంగాణ చౌరస్తా వద్ద, కార్యకర్తలు, అభిమానులు శాంతికుమార్ గజమాలలు, పగిడి, ఖడ్గం అందించి ఘన సత్కారం నిర్వహించారు. ఈ సాంస్కృతిక ఆత్మీయత తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించింది. అక్కడి నుంచి పార్టీ కార్యాలయం దాకా ర్యాలీ మంగళ వాయిద్యాలు, వేద శ్లోకాల నడుమ సాగింది. పార్టీ కార్యాల యంలోకి చేరుకున్న శాంతికుమారు పూజా కార్యక్రమం అనంతరం, కార్యకర్తలు, అభిమానులు, క్రీడా సంఘాల ప్రతినిధులు కలిసి శాంతికుమార్ నీ ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమం పాలమూరు బీజేపీ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది. పార్టీ బలాన్ని, కేడర్ ఉత్సాహాన్ని ఇది మరింత ఉత్సాహభరి తంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన వేళగా పార్టీ నాయకత్వ వర్గం పేర్కొంది.



**జడ్చర్లలో శాంతి కుమార్‌కు ఘన స్వాగతం**

**జడ్చర్ల, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బండారి శాంతి కుమార్ బాధ్యతలు చేపట్టి మొదటిసారి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా బుధవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ దగ్గర జడ్చర్ల బిజెపి నాయకులు, కార్యకర్తలు శాంతి కుమార్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువా కప్పి గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగరాజు, నడిమింటి శ్రీనివాస్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పి యోగేష్ గౌతంకు ఇరు మతాల ఘన సన్మానం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్స వాలు మిలాద్ ఉన్ నబీ పండగలు విజయవం తంగా నిర్వాహణలో పోలీసు విభాగం అందించిన భద్రత, సహకారం పట్ల హిందూ ముస్లిం ఉత్సవ కమిటీల సభ్యులు బుధవారం ఎస్పీ కార్యాల యంలో ఎస్పి యోగేష్ గౌతంను కలిసి సన్మా నించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ సమగ్ర భద్రతా ఏర్పాట్లు శాంతిభద్రతలు మతసామ రస్య వాతావరణం నెలకొల్ప డంలో చేసిన కృషి అభినం దనీయమని అన్నారు. ఎస్పీ ప్రత్యేక చొరవతో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని కొనియాడారు. అనంతరం ఎస్పీ యోగేష్ గౌతం మాట్లా డుతు ఇరు మతా పెద్దలు, ప్రజల పరస్పర సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా శాంతియుతంగా నిర్వహిం చడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారంతో ప్రతి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకో వాలని మతసామరస్యాన్ని చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## రాధాకృష్ణన్ విజయం చారిత్రాత్మకం

**- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** భారత ఉప రాష్ట్రపతిగా సిపి రాధా కృష్ణన్ ఎన్నిక కావడం చారిత్రకం అని నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియా కూటమి ఎన్ని ఆశలు పెట్టుకున్న జాతీయ భావనతో ఆ కుటమిలని ఎంపిలు సైతం రాధా కృష్ణన్‌ను సమర్థించి ఏకంగా 152 ఓట్ల మెజారిటీతో ఘన విజయం అందించడం పట్ల హర్షం వెలిబుచ్చారు.

## మాగనూర్‌లో 12న మండల స్థాయి క్రీడా పోటీలు



**మాగనూర్ (జనం సాక్షి):** మండల కేంద్రంలో ఈ నెల 12న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు జెడ్పీ ఎచ్ఎస్‌పి డి.రాకేష్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా పోటీలతో పాటు క్రీడా కారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12న ఉదయం 9 గంటలకు మండల స్థాయి క్రీడా పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అండర్ 14, అండర్ 17 ఏళ్ల కబడ్డీ ఖోఖో వాలీబాల్ పోటీలు ఉంటాయని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి క్రీడ పోటీలకు పంపబడునని తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని మంత్రికి వినతి



**మక్తల్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** మక్తల్ మండలంలోని జక్లేర్ స్టేజి వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరుతూ బుధవారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందించారు. అలాగే మంత్రికి పూల మొక్క, వాసవి మాత చిత్రపటం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కట్ట సురేష్ కుమార్ గుప్తా, జి చంద్రశేఖర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం : రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి సహాయంగా వంగ రాజేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని 50,000 రూపాయలను విరాళం గౌడ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు సంతోషంగా ఉండాలని అమ్మవారి దయతో ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని అమ్మవారిని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు హరి బాబు, వెంకట్ గౌడ్,మల్లేశం గౌడ్,శేఖర్ గౌడ్, అంజయ్య గౌడ్,రాములు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రాజు గౌడ్,నవీన్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా దేశానికి గర్వకారణం

**- డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆర్ఎం శుభవల్లి**



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** జాతీయ జెండా దేశానికి గర్వకారణం. భారతీయులందరూ గౌరవించే పతాకం, ఆ నిబద్ధతను శ్రద్ధతో నిర్వహించడం ప్రతి ఒక్కరి ప్రత్యేక బాధ్యత అని డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆర్ఎం శుభవల్లి పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ జాతీయ జెండాను ఉపయోగించే సందర్భాల్లో పాటించే నిబంధనల్లో పొరపాట్లు, తప్పులు, ఉల్లంఘనలకు పాల్పడితే, చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. ఈ సందర్భంగా వినియోగించే కాగితపు జెండాలను.. ఈవెంట్లు పూర్తయ్యాక నేలపై ఇష్టానుసారం విసిరేయకూడదు, ఇలాంటి చర్యల్ని నిరోధించాలని చెప్పారు.

## బంగారమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలి

**- మైనంపల్లి హనుమంతరావు**

**తూప్రాన్ సెప్టెంబర్ 10(జనం సాక్షి):** బంగారమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని ప్రార్థించినట్లు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. కాలకల్ బంగారమ్మ దేవాలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేసిన సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ గా ఇలా ఫోరం మాజీ అధ్యక్షుడు చిట్కుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మల్దకల్ కేజీబీవీలో వైద్య శిబిరం



**మల్దకల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారము విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహిం చారు. డాక్టర్ స్వరూపారాణి, వైద్య సిబ్బంది పాల్గొని కాలానుగుణంగా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. చేతులు శుభ్రత పోషకాహారము పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత,రుతుక్రమ పరిశుభ్రత రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఆరోగ్యపరంగా ఇబ్బంది ఉన్న పిల్లలకు చికిత్స చేసి మందులు అవసరమైన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ విజయలక్ష్మి, వైద్య సిబ్బంది సిహెచ్ఓ వెంకటస్వామి, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి కళను నిజం చేసిన రేవంత్ సర్కార్

**- జనగామ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు**

**చేర్యాల సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లును జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాలతో చేర్యాల మండలం అర్జునపట్ల గ్రామంలో బుధవారం జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు బేస్మెంట్ పూర్తి చేసుకున్న ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఇల్లు లేని నిరుపేదలకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సొంతంగా పక్కా ఇళ్లు నిర్మించుకోవడానికి, సొంత స్థలం ఉన్న లబ్ధిదారుల కు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మంతపురి సంతోష మాట్లాడు తూ ఇల్లు అనేది పేద మధ్యతరగతికి ఒక కల అలాంటిది కలను నిజం చేస్తున్న రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు బైతి శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగపాక కుమార్,భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, బుమయ్య గౌడ్,శనిగరం కనుకయ్య,సానది కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు షీ టీంపై అవగాహన సదస్సు

**చిలప్ చేడ్,10సెప్టెంబర్ జనంసాక్షి :** మండల పరిధిలోని చిట్కూల్ మండల పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీంపై ఎస్ఐ నర్సింలు విద్యార్థినులకు అవగాహన కల్పిం చారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం, బాల్య వివాహాలు,బాల కార్మికులు,పని వేధింపుల,సైబర్ క్రైం సైబర్ వేధింపుల వంటివి జరిగితే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫోన్ చేయాలనీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్ఐ నర్సింలు తెలిపారు. షీ టీం ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్గంగామణి, పాల్గొన్నారు.





## రెండో రోజు.. మున్సిపల్ కార్మికుల ధర్నా

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్

**సదాశివపేట సెప్టెంబర్ 10 (జనం సాక్షి) ఫ** సదాశివపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలల నుంచి పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే ఇవ్వాలని ,ఇతర సమస్యల పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కార్మికులకు జీతాలు ఇవ్వాలని రెండవ రోజు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చట్టపరమైన సౌకర్యాలు కూడా కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ యూనియన్ నాయకులు ఏ అంజయ్య, శ్రీనివాస్, సిహెచ్ మహేష్, నర్సింలు, కృష్ణ, రవికుమార్ అమృత్ రావ్ నగేష్ రుక్కమ్మ మొగులమ్మ సంతోష అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అండర్ 14 విభాగానికి ఎంపికైన గీతా స్కూల్ విద్యార్థులు



**తూప్రాన్ సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** మెదక్ జిల్లా వాలీబాల్ టీం అండర్ 14 విభాగంకు తూప్రాన్ గీత స్కూల్ కు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడు తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా మెదక్‌లో జరిగిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన వాలీబాల్ అండర్ - 14 బాలుర విభాగంలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ టి.ప్రేమ్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ ఉష, ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## టేక్మాల్ సొసైటీ నూతన చైర్మన్‌గా నరసింహారెడ్డి



**టేక్మాల్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ నరసింహారెడ్డి నియమితులయ్యారు. మెదక్ డిసిఓ కరుణాకర్ టేక్మాల్ సొసైటీ చైర్మన్‌గా నియమిస్తున్నట్లు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని నరసింహారెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఆకులపల్లి పాపయ్య,పులి సత్యనారాయణ, సర్వాణి లక్ష్మి చిన్న మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్,జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, మెదక్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ మజార్, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సేవాలాల్, అవినాష్, శేఖర్ రెడ్డి, మానయ్య, సత్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**చేర్యాల సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** నాగపురి గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన శనిగరం బాల నరసయ్యకు మాజీ ఎంపీపీ కరుణాకర్, నాగపురి బిఆర్ఎస్ పార్టీ సభ్యులు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాని ఓదార్చి నాగపురి బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎప్పుడు అండగా ఉంటామని 8000 రూపా యలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రెజ్ఞాపురం నర్సింలు, డబ్బా సత్యనారాయణ, దేవనబోయిన పరుశురాములు, స్వామి, ముబాషీర్, కరుణాకర్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సృజనాత్మకతను ప్రోత్సహించడం

**తరగతి గదుల్లో బోధన నాణ్యతను మెరుగుపరచడం**

**జిల్లా కేంద్రంలోని వెస్లీ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి ఎఫ్ ఎల్ ఎన్- టి ఎల్ఎం మేళాను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** ఉపాధ్యాయుల సృజనాత్మకతను ప్రోత్సహించడం, తరగతి గదుల్లో బోధనా నాణ్యతను మెరుగుపరచడం కొరకు బోధన అభ్యసన మేళను నిర్వహిం చడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వెస్లీ ఉన్నత పాఠశాల యందు జిల్లాస్థాయి ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి (ఎఫ్ఎల్ఎన్) టీచర్ లెర్నింగ్ మెటీరియల్ బోధన అభ్యసన (టిఎల్ఎం) మేళాను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ఈ రకమైన బోధన అభ్యసన సామాగ్రిని రూపొందించుకొని బోధించి నట్లయితే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుంది చదవడం, రాయడం, సంఖ్యా భావన, చతుర్విధ ప్రక్రియలు, పరిసరాల విజ్ఞానం వంటి అమూర్త భావనలను సులువుగా నేర్చుకోవడం ద్వారా అవగాహన పొందడం జరుగుతుందన్నారు ఫలితంగా విద్యార్థుల యొక్క హాజరు శాతం మెరుగై చదువులో ముందంజలో ఉంటారన్నారు జిల్లావ్యాప్తంగా 21 మండలాల నుండి ఒకటి నుండి ఐదు తరగతులు బోధించే ఉపాధ్యాయులు ఈ మేళాలో పాల్గొన్నారు. వీరంతా మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు ఇందులో నుండి ఒక సబ్జెక్టు నుండి ఇద్దరిని మొత్తం ఎనిమిది మంది ఉపాధ్యాయులను అక్టోబర్ మొదటి వారంలో నిర్వహించే రాష్ట్రస్థాయి మేళా యందు పాల్గొంటారని కలెక్టర్ వివరించారు. పాల్గొన్న ప్రదర్శనల సంఖ్య 1. ఇంగ్లీష్ (58) 2.తెలుగు(55) 3. పరిసరాల విజ్ఞానం (38) 4. గణితం (57) ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఎఎస్ఓ నవీన్ మండల విద్యాధికారులు శంకర్, ప్రతాపరెడ్డి ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 10 జనం సాక్షి**
వనపర్తిలోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ లక్ష్మి తెలిపారు. జువాలజీ, కామర్స్ ,కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. సంబంధిత పీజీలో 55% మార్కుల తోపాటు, నెట్ లేదా సెట్ మూడు సంవత్సరాల బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుం దని తెలిపారు. అభ్యర్థులకు ఈనెల 15వ తారీఖున డెమో, ఇంటర్వ్యూ ఉంటుందని, వివరాలకు 799 50106 80, 9573035615 సంప్రదించాలని కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




**కృష్ణ, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** కృష్ణ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయిలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పిఆర్ టియు టిఎస్ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు గణేష్ సింగ్, కిశోర్ కుమార్, కున్సి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సంతోషి ఉపాధ్యా య వృత్తి, విద్యార్థుల చదువు, పాఠశాలల అభివృ ద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో 8 మంది ఉత్తమ ఉపాధ్యా యులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో సత్కరించారు.అందులో కుర్మన్న,జి నాగరాజు, టి రేణుక,శరణప్ప,పి శ్రీనివాసులు, పద్మ,యం డి ఖాసీం అలీ,కల్యాణి లను ఉత్తమ ఉపాధ్యాయులుగా, గంగాధర్, శోభారాణి, రవి తేజ,ఖాసీం అలీలను ప్రోత్సాహక బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, కృష్ణ ఎస్ఐ ఎస్ ఎమ్ నవిద్, ఎఎస్ ఐ సురేందర్ బాబు, తాసిల్దార్ శ్రీనివాసు, ఎంపీడీవో విజయలక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు



- బిఆర్ఎస్వి నంగునూరు మండల కో ఆర్డినేటర్ తప్పేట పర్శరాములు

**నంగునూర్ సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**
గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనలో జరిగిన అవకతకలు, అవినీతి పై హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అని బి ఆర్ఎస్వి మండల కోఆర్డినేటర్ తప్పెట పరశురాములు అన్నారు. నంగునూరు మండల కేంద్రం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ వి నంగునూరు మండల కో ఆర్డినేటర్ తప్పేట పర్శరాములు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ కలిసి మాట్లాడారు. అశోక్ నగర్‌కి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి వచ్చి అసత్య ప్రచారాలు అబద్దాలతో నిరుద్యోగుల్లో నాటి కెసిఆర్ ప్రభుత్వంపై విషం చిమ్మి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మళ్ళీ మన నీళ్లను ఆంధ్రకి మన నిధులని ఢిల్లీకి మన ఉద్యోగాలను అవినీతి పరులకి అప్పనంగా ఇవ్వడం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు ఏలేటి అనిల్ రెడ్డి, రంగు చింటు గౌడ్, తాటికొండ రాజు, ఇమ్రాన్, చౌదరి సంపత్, బన్నీ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలన అద్భుతం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్






**తూప్రాన్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన అద్భుతం అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. తూప్రాన్ పట్టణ కేంద్రంలోని స్మార్ట్ షాపింగ్ మాల్ మూడవ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మైనంపల్లి హను మంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన అద్భుతంగా కొన సాగుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజల కోసం నాడు మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహాలకు ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ గృహాలు, అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు, ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలుపరచి రాష్ట్ర ప్రజల మన్నలు పొందుతున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి అని వారన్నారు. నేడు పరిస్థితిని గమనిస్తే మట్టుకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలను, ఉన్నత పాఠశాలలను, ఎంతో శ్రద్ధతో అన్ని వసతులు కల్పించి ముందుకు తీసుకు పోతున్నారు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడిపించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఉపాధ్యాయ సంఘాలకు చేయూత అందిస్తున్నారన్నారు, కొంతమంది కోవర్టు నాయకులు కుట్రపూరిత ఆలోచనతో అవాకులు చివాకులు పేల్చుతూ అబండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని డబుల్ బెడ్ రూమ్ ల పేరిట మోసం చేశారన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు చిట్యాల మహిపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## 14న జిల్లాస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ ఎంపికలు



**మక్తల్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్ ఐలయ్య ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ బాల బాలికల ఎంపికలను ఈనెల 14న ఆదివారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ ఉమ్మడి జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలో పాల్గొని, క్రీడా ప్రతిభను చాటిన బాలబాలికలను మూడు జిల్లాల జట్లను ఎంపిక చేసి ఈ నెల 21 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరుగు రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు పంపుతామని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలో పాల్గొను ,బాల బాలికలు 01-04-2006 అనంతరం జన్మించిన వారు అర్హులు. అని ఆసక్తిగల బాలబాలికలు పాల్గొను వారు బోనఫైడ్, ఆధార్ కార్డ్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, క్రీడా దుస్తులతో పాల్గొనాలని వారు తెలిపారు. క్రీడలలో పాల్గొను బాల బాలికలు ఈ నెల 14న ఉదయము 9 గంటలకు మక్తల్ స్టేడియం గ్రౌండ్ లో రిపోర్టు చేయాలని బి. గోపాలం, సత్యాంజనేయులు, రమేష్ కుమార్ తెలిపారు.

## ఆధార్ కిట్టును ప్రారంభించిన ఎంఈఓ

**మల్దకల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆధార్ కిట్టును బుధవారం మండల విద్యా శాఖ అధికారి సురేష్ ప్రారంభించారు. పాఠశాలలో ఉండే విద్యార్థుల మాండేటరీ బయోమెట్రిక్ అప్డేషన్, ఆధార్ లేని విద్యార్థులకు కొత్త ఆధార్ కార్డు కోసం ఎస్ఎన్ఆర్ ఏజెన్సీ వాళ్ళు ఈ ఆధార్ కిట్టు ద్వారా పిల్లలకు అప్డేషన్, న్యూ ఎన్రోల్మెంట్ చేయబడుతుందని తెలియజేశారు. మండలంలో ఉన్న ప్రతి పాఠశాలలు ఈ ఆధార్ అప్డేషన్,ఆధార్ లేని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఎంఈఓ సురేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏఎన్ సుందర్, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ఎడ్ల సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



**నంగునూరు,సెప్టెంబర్ 10 (జనం సాక్షి)** నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన మాజీ రాష్ట్ర ఆయిల్‌పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సురభి మల్టీ స్పెషల్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం కేక్ కటింగ్ చేశారు. వారు మాట్లాడుతూ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అడుగు జాడల్లో నడుస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తు ప్రజలకు అందుబాటులో ఉండి నంగునూరు మండలం లో బిఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ నేడు మండలంలో రైతులకు ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు తిప్పి



కొడుతున్న నాయకులు సోమిరెడ్డి అని అన్నారు ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజల ఆశీస్సులు హరిష్ రావు నాయకత్వంలో ఉన్నత పదవులు సాధించలని ఆకాంక్షించారు. సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్వి బిఆర్ఎస్ యూత్ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు అండగా సీఎం సహాయనిధి : మంత్రి వాకిటి

**మఖ్తల్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** ప్రజలకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి సియంఆర్ యఫ్ ద్వారా మొత్తం రూ. 5 లక్షల 500 రూపాయల విలువైన చెక్కులను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనే సంకల్పంతో సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించబడుతోంది. ఈ నిధులు లబ్ధిదారుల జీవితాల్లో ఉపశమనం కలిగిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ కుమార్, విగ్నేశ్వర్ రెడ్డి, రాజప్ప గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆర్థికసాయం



**మల్దకల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో ఇటీవల రిజర్వాయర్లు చేపలు వేటకు వెళ్లి రిజర్వాయర్ లో మునిగి మరణించిన దుబ్బంబాయి రాముడు, సంధ్య పిల్లలకు బుధవారం గద్వాల మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో బిఆర్ కె జర్నలిస్టు రామాంజనేయులు ఆధ్వర్యంలో చిన్నారులకు దాతల ద్వారా సేకరించిన 31,000 నగదు, నిత్యావసర సామాగ్రి బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా రామాంజనేయులు అనేకమంది అభాగ్యులకు అండగా నిలుస్తూ వారిని ఆదుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఫోటోగ్రాఫర్ శేఖర్ 25 కేజీలు, నరసమ్మ, డీలర్ పద్మా రెడ్డి, రైస్ మిల్ శ్రీనివాసులు ఒక్కో బియ్యం ప్యాకెట్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి,భానుప్రకాష్ రెడ్డి,లక్ష్మీనారాయణ,పద్మా రెడ్డి,మీనిగ ఆంజనేయులు,పాముల నాగరాజు,గోపాల్ , ఫోటోగ్రాఫర్ శేఖర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ సంగీత హార్మోనిస్టుగా వి రాఘవేంద్ర చారి

గొల్లపూడి రేణుక కర్నూలు, ఉత్తమ నటి,ఉత్తమ సంగీత హార్మోనిస్టుగా వి.రాఘవేంద్ర చారి పచ్చర్ల సువర్ణ హస్తకంకణ గ్రహీతగా లభించింది. తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా నుండి ప్రాతినిత్యం వహిస్తూ ఆంధ్రప్రదేశ్ జిల్లా అనంతపురంలో జిల్లా రంగస్థలం కళాకారుల ప్రతిభ కనబరిచిన మన రంగస్థల కళాకారులకు సంగీత కళాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో రంగస్థల కల అంతరించకుండా కళాకారులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగాలని ప్రార్థించారు.

## తల్లునూర్ గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



**రేవల్లి,సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో బుధవారం బోనాల పండుగ ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలను అందంగా అలంకరించుకుని గ్రామ పెద్దలు యువకులతో కలిసి ఊరేగింపు చేస్తూ నల్ల చెరువు కట్టపై గల పోచమ్మ తల్లి గుడి దగ్గరికి వెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో మూడు రోజుల ఉత్సవాలలో భాగంగా గురువారం మైబూసుల దర్గా ఉత్సవాలు శుక్రవారం వనుముల లక్ష్మీదేవతకు బోనాల ఉత్సవంతో పండుగ ముగుస్తుందని గ్రామస్తులు తెలిపారు.

## శాంతి కుమార్‌ను సన్మానించిన బిజెపి నాయకులు



**ఉర్కొండ సెప్టెంబర్ 10, (జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన బి. శాంతి కుమార్ ను తొలిసారిగా పాలమూరుకు వచ్చిన సందర్భంగా వాగుల్ దాస్ నిరంజన్ గౌడ ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఉర్కొండ బిజెపి నాయకులు శాంత కుమార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు తాడెం చిన్న బీజేవైఎం నాయకులు,అరవింద్ గౌడ్, దివాకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్ తిరుపతి రెడ్డి,రాజ్ నారాయణ రెడ్డి,మహేందర్, వెంకటేష్,శివ కుమార్,హరీష్, నరసింహ ,పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట పటిమ స్ఫూర్తిదాయకం

**- గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** వీరనారి చాకలి ఐలమ్మ భూమి,భుక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటంలో చూపిన పోరాటపటిమ స్ఫూర్తిదా యకమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా,భూమి,సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శిం చిన పోరాటపటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి,ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజ హితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి,వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభు త్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. భూమి కొరకు,భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు,రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎ.ఓ భూపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**మహ్మదాబాద్, గండీడ్ మండలాలలో**



**మహమ్మదాబాద్ /గండీడ్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** మహ్మదాబాద్ గండీడ్ మండలాలలో బుధవారం వివిధ పాఠశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల సందర్భంగా మహ్మదాబాద్ గండీడ్ పాఠశాల విద్యార్థులతో కలిసి వర్ధంతి జరుపుకున్నారు. ప్రత్యేకంగా చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో చాకలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు బోరు కృష్ణయ్య,కె. సికిందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

**చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలి : సిఐటియు**

**జడ్చర్ల, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ చౌరస్తాలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, కెవిపిఎస్, డివైఎఫ్ఐ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆకుల వెంకటేష్, తెలుగు సత్తయ్య, నాగరాజు, పోలే జగన్, పి జంగయ్య, ఎం మహేష్, కర్ణ, ప్రసాద్, ఇందిర, కృష్ణ, స్వరూప, వెంకటమ్మ, బందిగమ్మ తదితరులు పాల్గొన్నారు.



న్యాల్ కల్ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి వేడుక



**న్యాల్ కల్, సెప్టెంబర్ 10, (జనం సాక్షి) :** మండలంలోని ఆయా గ్రామాల్లో.. మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన న్యాల్ కల్, హద్దునూర్, రామతీర్థం, చినగేపల్లి, తదితర గ్రామాల్లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూమికోసం, భుక్తి కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమె చేసిన త్యాగాలను స్మరించుకొని ఘనంగా నివాళులర్పించారు. సంఘం ప్రతినిధులు నరేష్, శ్రీశైలం, మల్లేష్, శివరాజ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

**ఐలమ్మ స్ఫూర్తితో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలి**

**- ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణిజి**

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 10 జనం సాక్షి**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా, హక్కుల సాధనకై పోరాడాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి పిలుపునిచ్చారు. ఐలమ్మ 40వ వర్ధంతిని ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి శ్వేతా నగర్ ఆఫీస్ లో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన పండించిన పంట ను అన్యాయంగా తరలించకపోతున్న విసునూరు దొర రామచంద్ర రెడ్డి పై తిరగబడి తరిమికొట్టిందన్నారు. తుపాకి ధరించి భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దూకిందన్నారు.








కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయలేదని ఆ పోరాట స్ఫూర్తిని మహిళలు పునికి పుచ్చుకోవాలి అన్నారు. ఇప్పటికీ మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు, వరకట్నం వేధింపులు ఆగటం లేదన్నారు. వ్యతిరేకంగా పోరాడాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష, భూమిక, వెంకటమ్మ, శ్రీదేవి, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

**సాయుధ పోరాటాన్నివక్రీకరించేందుకు బిజెపి కుట్ర**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, తిప్పి కొట్టాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేశ్ పిలుపునిచ్చారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి రమేశ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల, దొరలు భూస్వాముల పీడనం నుంచి ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సిపిఐ ఆధ్వర్యంలో జరిగింది అన్నారు. దొరల దౌర్జన్యం ఆగడాలకు వ్యతిరేకంగా చిట్యాల ఐలమ్మ సిపిఐ లో చేరి ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు. 3000 గ్రామాలను దొరల నుంచి విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఉందన్నారు. పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టు వీరులు అమరులయ్యారన్నారు. భూమి భుక్తి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని, బిజెపి హిందూ- ముస్లిం పోరాటంగా చిత్రీకరించే కుట్ర చేస్తోందన్నారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి నమ్మించేందుకు ఆపసోపాలు పడుతుందన్నారు. ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ,శ్రీరామ్, ఎర్ర కురుమయ్య,రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష,శ్రీదేవి, భూమిక,మహిళా నేతలు వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి**



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**

సంగారెడ్డి పట్టణంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణం లోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్ర శేఖర్, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ – తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ఒక మహోన్నతమైన స్థానాన్ని సంపాదించారు. ఆమె పోరాట స్ఫూర్తి, ధైర్యం ఈ తరానికి ఆదర్శం. తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ సందర్భముగా టి జిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తొలి భూ పోరాటానికి నాంది పలికిన సాహసవనిత రజాకర్ల అరాచకాలకు ఎదురొడ్డి ఎర్రజెండా పట్టి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు. అలాగే, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల హైదరాబాదులోని కోఠి ఉమెన్స్ కాలేజీని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా అమ్మాయిలకు ఉన్నత విద్యలో కొత్త అవకాశాలు కల్పించిందని చెప్పారు. చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, జిల్లా టీజీవో అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్, సంగారెడ్డి తహసీల్దార్ జయరాం, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్, వెనుకబడిన తరగతుల జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు, రజక సంఘ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**అమీన్పూర్ బంధం కొమ్ములో నూతన రిజర్వాయర్ నుండి మంచినీటి సరఫరా ప్రారంభం..**

**హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి..**



**అమీన్పూర్, సెప్టెంబర్ 10(జనం సాక్షి)**
వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సి పల్ పరిధిలో మంచినీటి సమస్యకు శాశ్వత పరి ష్కారం కోసం నూతన రిజర్వాయర్లు నిర్మించడం తో పాటు.. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము శ్రీకృష్ణ బృందావన్ కాలనీలో రూ. 11.32 కోట్ల అం చనా వ్యయంతో నిర్మించిన 2 మిలియన్ లీటర్ల జీఎల్‌యస్‌ఆర్ రిజర్వాయర్ పైపులైన్ వ్యవస్థను బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 300కు పైగా కాలనీలతో అభివృద్ధిలో అగ్రగా మిగా నిలుస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యకు ఇబ్బందులు తలెత్తకుండా ఐదు రిజర్వాయర్లు నిర్మించామన్నారు. నూతన కాలనీలలో సైతం మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తున్నామని పేర్కొ న్నారు. అమీన్పూర్ మున్సిపాలిటీలో నేడు ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పూర్తి సహాయ సహ కారాలతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతు న్నట్లు తెలిపారు. జలమండలి జీఎం సుబ్బారాయుడు, డీజీఎం చంద్రశేఖర్, ఏఈ పూర్ణేశ్వరి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తి పంటలో.."అంతర పంటగా గంజాయి సాగు" !

**రూ:1.70 లక్షల విలువ చేసే 17 గంజాయి మొక్కల స్వాధీనం**

**నిందితున్ని అరెస్టు చేసిన హద్దునూర్ పోలీసులు**

**న్యాల్ కల్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :**
పత్తి పంటలో అంతర పంటగా గంజాయి సాగు చేసిన ఓ నిందితున్ని అరెస్టు చేసి, జైలుకు తరలించిన సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, చాల్కి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. హద్దునూర్ ఎస్సై సుజిత్, సంగారెడ్డి క్లూస్ టీం హెడ్ కానిస్టేబుల్ చిట్టిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. చాల్కి గ్రామానికి చెందిన ఉప్పరి గుండప్ప (75) గత కొంతకాలంగా తన వ్యవసాయ పొలంలోని పత్తిపంట సాగులో అంతర పంటగా.. గంజాయి సాగును చేస్తుండేవాడు. నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక హద్దునూర్ ఎస్సై సుజిత్, సంగారెడ్డి క్లూస్ టీం పోలీస్ సిబ్బంది, వ్యవసాయ, గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి ఆకస్మిక దాడులు చేశారు. సాగులో ఉన్న పత్తిపంటను నిశితంగా పరిశీలించగా దాదాపు రూ:1.70 లక్షల విలువచేసే 17 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. పంటపొలంలో సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు బ్యాటరీల వెలుగుల మధ్య నిశితంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విచారణ అనంతరం ఆ నిందితుడు ఉప్పరి గుండప్ప (75)ను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు. దాడులు చేసిన వారిలో స్థానిక పోలీస్ కానిస్టేబుళ్లు రవి, రాజశేఖర్, మోహన్, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, ధనరాజ్, ఏఈఓ సాయి కిరణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మైక్రో ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

**- ఏబీవీపీ ఎస్ఎఫ్డి పట్టణ కన్వీనర్ శ్రీకాంత్**



**జడ్చర్ల, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** బాధ్యతాయుత భారత పౌరులుగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, వాడిన ప్లాస్టిక్‌ను సరిగ్గా వినియోగించి మైక్రో ప్లాస్టిక్ ప్లాస్టిక్ ను నియంత్రించాలని ఏబీవీపీ పాలమూరు ఎస్ఎఫ్డి కన్వీనర్ శ్రీకాంత్ అన్నారు. పాలమూరు ఏబీవీపీ కార్యాలయంలో ఏకో బ్రిక్స్ తయారీపై ఎస్ఎఫ్డి పాలమూరు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతిరోజు మన ఉపయోగించే లైట్ వెయిట్, చిన్న చిన్న ప్లాస్టిక్ ముక్కలు పర్యావరణంలో కలిసిపోతూ గ్లోబల్ వార్మింగ్ కు దోహదపడుతున్నాయని, అందుకు ప్రతి ఒక్కరం కలిసి అవగాహన పెంచుకొని ఏకో బ్రిక్స్ తయారీలో భాగస్వాములై మైక్రో ప్లాస్టిక్ ప్రమాదాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విభాగ్ కార్యాలయ కార్యదర్శి శివరాం, నగర కార్యదర్శి బోయపల్లి శివ, పావని, చరణ్, నవీన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## గత పాలన మాయ మాటల చరిత్ర

**– మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు**

**పాపన్నపేట, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** గత పాలకులు మాయ మాటలతో ప్రజలను మోసం చేశారని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విమర్శించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల వారీగా మంజూరైన 66 కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తహశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,గౌస్ పాషా, ఆకుల శ్రీనివాస్, నరేందర్ గౌడ్,ఖలీమ్,భరత్ గౌడ్,కుమ్మరి విట్టల్ ఉన్నారు.





## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**
కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ లబ్ధిదారులు చెక్కులను చిన్న శంకరంపేట మండలంలో అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాలతీ, ఎంపీడీవో దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటిదొడ్డి మండల ఎస్‌టియు టిఎస్ నూతన కమిటీ

**మల్దకల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
గద్వాల జిల్లా కేంద్రంలోనిసంఘ సభ్యుల సమావేశం బుధవారం కేటి దొడ్డి మండల ఎస్‌టియు టిఎస్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు యం.డి.యూనుస్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాటి లక్ష్మణ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు జిల్లా కార్యదర్శి సుదర్శన్ పరిశీలకుడిగా, గద్వాల మండల అధ్య క్షులు భీమన్న ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కేటి దొడ్డి మండల అసోసియేట్ అధ్యక్షునిగా రాంబాబు, మండల అధ్యక్షులుగా వీరేష్, ఉపాధ్యక్షులుగా ప్రతాప్, గోపీనాథ్ గౌడ్,పరశురాముడు మహిళా ఉపాధ్యక్షురాలుగా లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శిగా కే నరసింహులు, సంయుక్త కార్యదర్శులుగా లోక్యా నాయక్, రాఘ వేంద్ర, మహిళా కార్యదర్శిగా ఆయేషా, కోశాధికారిగారాజశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా విజయ భాస్కర్, శంకర్ నాయక్,ఇస్మాయిల్, అమరేష్ బాబు,నూతనంగా ఎంపికైన కేటి దొడ్డి మండల శాఖ బాధ్యులను జిల్లా శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నందా రెడ్డి



**మెదక్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావ్‌ను బుధవారం మెదక్ జిల్లా సీనియర్ నేత నందా రెడ్డి హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నందారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రాంచందర్ రావ్ నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ దూసుకెళ్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎండగడుతూ మోడీ సర్కార్ ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మెదక్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** నూతనముగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయు లను బుధవారం జిల్లా కేంద్రం లోని భౌతిక రసాయన శాస్త్ర కాంప్లెక్ సమావేశం లో జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవలే ఫిజికల్ సైన్స్ విభాగం నుండి నుండి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతిపై ఉన్నత పాఠశాల మాచవరం గెజిటెడ్ హెడ్మాస్టర్ –2 గా బాధ్యతలు స్వీకరించిన ఎడ్ల సుకన్య, ఉన్నత పాఠశాల కొల్చారం కు నూతనంగా గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులుగా పదోన్నతి పై వచ్చిన బి రేవతి, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులను ఫిజికల్ సైన్స్ ఫోరం పక్షాన ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు ఎల్. మల్లారెడ్డి పొద్దార్ మధుకర్ రావు, కామాటి పండరి, సంతోష్ కుమార్, దుర్గ ప్రసాద్ మహిళా ఉపాధ్యాయులు సరిత , ఇందిరా , శైలజ, రజిని , భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్విని యో గం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్. ప్రేమలత అన్నారు. బుధవారం తమ ఛాంబర్‌లో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి. శ్రీనివా స్‌తో కలిసి జాతీయ లోక్ అదాలత్‌పై విలేకరు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లా ప్రజలంత తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా,సంతోషంగా జీవించాలని ఆమె కోరారు.